క్లుప్తంగా

మద్ది అంజన్న సన్నిధిలో..



పార్టీ శ్రేణులతో మద్ది క్షేత్రంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

జంగారెడ్డిగూడెం రూరల్: దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి గురవాయి గూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి క్షేత్రాన్ని శుక్రవారం దర్శించారు. నామినేషన్ పత్రాలను స్వామివారి పాదాల వద్ద ఉంచి అబ్బయ్యచౌదరి పూజలు చేశారు. అనంతరం మద్దిక్షేత్రం నుంచి నామినేషన్ వేసేందుకు బయలుదేరి వెళ్లారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొయ్య లీలాధరరెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుల రాక



ఉంగుటూరు ఆర్వో కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు గౌరవ్ మధుకర్

ఉంగుటూరు: ఉంగుటూరు ఎన్నికల రిటర్నింగు అధికారి వారి కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల వ్యయపరిశీలకులు గౌరవ్ మధుకర్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాల నమోదు రికార్డులను పరిశీలించారు. నియోజకవర్గంలో అభ్యర్థుల ఎన్నికల వ్యయ నమోదు ప్రక్రియ విధానాన్ని ఆయన పరిశీలించి, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని, గరిష్ట పరిమితికి మించి ఖర్చులు చేస్తే అనర్హులవుతారని మధుకర్ తెలిపారు. ఈనేపథ్యంలో అభ్యర్థులు ఎన్నికల వ్యయంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రిటర్నింగు అధికారి ఖాజావలి పరిశీలకులు మధుకర్‌కు పూలబొకే అందజేశారు.

ఉంగుటూరులో నగదు స్వాధీనం

ఉంగుటూరు మండలంలో ప్రత్యేక బృందాలు శుక్రవారం రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారని ఆర్వో ఖాజావలి వెల్లడించారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో రూ.55 లక్షలు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఆర్వో ఖాజవలి వివరించారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు ఎవరు తీసుకువెళుతున్నా ఎన్నికల నియమావళి ప్రకారం స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలు



విద్యార్థులను అభినందిస్తున్న సోమశేఖర్, అధ్యాపకులు

పెదవేగి : ప్రేరణ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించి ప్రతి పాఠశాల నుంచి ఒక బాలుడు, ఒక బాలికను జిల్లాస్థాయికి పంపించినట్టు అదనపు పథక సమన్వయకర్త బి సోమశేఖర రావు అన్నారు. పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం జిల్లాలోని అన్ని మేనేజ్‌మెంట్ల నుంచి 9 నుంచి 12వ తరగతి వరకు చదువుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్న 4,542 విద్యార్థులకు జిల్లాస్థాయిలో వ్యాసరచన చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. విద్యాలయ అధ్యాపకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి 30 మందిని ఫైనల్‌కు ఎంపిక చేశారు. వీరికి ఇంటర్వ్యూ నిర్వహించి వారి మార్కులను ప్రేరణ పోర్టల్‌లో అప్లోడ్ చేశారు. ఇద్దరు బాలబాలికలను గుజరాత్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి పంపిస్తామని సోమశేఖర్ తెలిపారు. అనంతరం ఫైనల్ రౌండ్‌కి వచ్చిన 15 మంది బాలికలు 15 మంది బాలురకు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రమేష్, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రెడ్డి రామారావు పాల్గొన్నారు.

నగరేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ప్రారంభం



కల్యాణ మహోత్సవాల ప్రారంభ పూజ చేస్తున్న అర్చకులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక అగ్రహారంలోని శ్రీ గంగ, వింధ్యవాసినీ సమేత శ్రీ నగరేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారికి నిత్యార్చన, విశేష అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉదయం 8 గంటలకు స్వామి వారిని పెండ్లి కుమారునిగా అలంకరించారు. సాయంత్రం గణపతి పూజ, ధ్వజారోహణ పూజలు చేశారు.

అడుగడుగునా జన నీరాజనం

- ఉప్పెనలా ఉప్పొంగిన ఉత్సాహం
- భారీ ర్యాలీగా తరలిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- అట్టహాసంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి నామినేషన్



దెందులూరు: గోపన్నపాలెంలో అబ్బయ్యచౌదరికి సంఘీభావం తెలుపుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని



దెందులూరు: మాట్లాడుతున్న ఎంపీ కోటగిరి శ్రీధర్, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



పెదవేగి : కొండలరావుపాలెంలోని స్వగృహం నుంచి నామినేషన్ వేసేందుకు వెళ్తూ తల్లిదండ్రుల నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే కొఠారు



పెదవేగి : రాట్నాలకుంటలో భారీ గజమాలతో ఎమ్మెల్యే కొఠారుకు సత్కారం



పెదవేగి : అబ్బయ్యచౌదరి నామినేషన్ ర్యాలీలో భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పెదపాడు : అబ్బయ్యచౌదరి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

దెందులూరు/పెదవేగి : దెందులూరు దద్దరిల్లింది. అడుగడుగునా జననీరాజనం పలికారు. చిన్న, పెద్ద, వృద్ధులు, యువత, మహిళలు తేడా లేకుండా వేలమంది తరలవచ్చి 40 డిగ్రీల ఉష్ణోగ్రతను సైతం లెక్కచేయకుండా నామినేషన్ జాతరను దిగ్విజయం చేశారు. శుక్రవారం దెందులూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నామినేషన్ దాఖలు చేశారు. దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటరింగ్ అధికారి, జేసీ బీ.లావణ్యవేణికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, దెందులూరు పరిశీలకులు, టీటీడీ బోర్డు మెంబర్ నెరుసు రాంబాబు నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి వెంట ఉన్నారు.

8 గ్రామాల్లో జాతరలా భారీ ర్యాలీ

గోపన్నపాలెంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ హారతులిచ్చి ఎమ్మెల్యే ర్యాలీకి స్వాగతం పలికారు. మహిళలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు దారిపొడవునా గుమ్మడికాయలు, బాణసంచా కాల్పులు, గజమాలలు, పూలమాలలుఅఖండ స్వాగతం పలికారు. గోపన్నపాలెం, మసీదుపాడు క్రాస్, వేగవరం, చల్లపల్లి క్రాస్, సోమవరప్పాడు, ఆశ్రం జంక్షన్, పాలగూడెం, కొవ్వలి, కొవ్వలి క్రాస్ మీదుగా దెందులూరుకు వందలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలతో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ర్యాలీగా తరలివెళ్లారు. గోపన్నపాలెం వద్ద వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని అభినందించి ర్యాలీకి సంఘీభావం తెలిపారు. నార్త్ అమెరికా వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ రత్నాకర్, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతంతో పాటు మండలంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దెందులూరులో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ కొఠారు అబ్బయ్యచౌదరి భారీ మెజార్టీతో సునాయాసంగా విజయం సాధిస్తారన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రవర్తన ఆయన విజయానికి శ్రీరామరక్ష అన్నారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి నియోజకవర్గంలో ప్రజా మద్దతు మెండుగా ఉందని స్పష్టమైందన్నారు. అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు, అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. అందరి సహాయసహకారాలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. రాబోయే కాలంలో మరింత సంక్షేమాభివృద్ధి చేసేందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, బీసీ సెల్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాద్, జంగారెడ్డిగూడెం అభయాంజనేయస్వామి ఆలయ బోర్డు ట్రస్టు చైర్మన్, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, టీటీడీ బోర్డ్ మెంబర్, నియోజకవర్గ పరిశీలకులు నెరుసు నాగ సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతంగంగరాజు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, టీటీడీ బోర్డు మెంబరు నెరుసు రాంబాబు ఉన్నారు.

అబ్బయ్య చౌదరికి తల్లితండ్రుల ఆశీర్వాదం

ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి స్వగృహంలో శుక్రవారం తన తల్లితండ్రులు కొఠారు రామచంద్ర రావు, రాణి దంపతుల ఆశీర్వాదం తీసుకొని, తన స్వగ్రామమైన కొండలరావుపాలెంలో మరియమ్మ తల్లి, గంగానమ్మ తల్లి, రాముల వారి దర్శనం చేసుకొని, రాట్నాలకుంట చేరి అక్కడ రాట్నాలమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి నామినేషన్ ఘట్టానికి అంకురార్పణ చేశారు. భారీ జనసంద్రోహంతో రాట్నాలకుంటలో అమ్మవారి పూజల అనంతరం షిర్డీ సాయిబాబాను సందర్శించుకుని సూర్యారావుపేట ముహూర్తం సమయం ప్రకారం ఎమ్మెల్యే అఫడవిట్‌లో సంతకం చేశారు.

భారీగా తరలివెళ్లిన అభిమానులు

పెదపాడు: జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ ఆధ్వర్యంలో మండలం నుంచి భారీగా పార్టీ శ్రేణులు అబ్బయ్యచౌదరి నామినేషన్‌కు తరలి వెళ్లారు. పెదపాడు నుంచి సోమవరప్పాడు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పెదపాడు గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్ర దుర్గాప్రసాద్, వైస్ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి ర్యాలీలో పాల్గొన్నారు. మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో నామినేషన్‌కు భారీగా కార్యకర్తలు తరలివెళ్లారు.

అబ్బయ్యచౌదరి నామినేషన్‌కు తరలిన కొల్లేరు ప్రజలు



మల్కాపురంలో కొఠారు అబ్బయ్యచౌదరికి స్వాగతం పలుకుతున్న నాయకులు

ఏలూరు రూరల్ : వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గం అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరికి కొల్లేరు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారు. శుక్రవారం ఆయన నామినేషన్‌కు లంక గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు పరివేక్షణలో ఉదయం 8 గంటల నుంచి లంక గ్రామాల ప్రజలు 170 ఆటోలు, 1300 బైక్‌లు, 100కు పైగా కార్లు, వ్యానుల్లో వేలాదిగా పయనమయ్యారు. గుడివాకలంక కూడలి నుంచి మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు ఆధ్వర్యంలో గ్రామస్తులు బైక్‌లతో ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో పైడిచింతపాడు, ప్రత్తికోళ్లలంక యువకులు 300కు పైగా బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు. కోటేశ్వరదుర్గాపురం సర్పంచ్ వర్రి లక్ష్మీదుర్గ, వర్రి నారాయణరావు ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. మల్కాపురంలో ఊదరగొండి చంద్రమౌళి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాయకులు, ప్రజలు అబ్బయ్యచౌదరికి భారీ గజమాల వేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మెండికోడు, కొక్కిరాయిలంక, పెదయాగనమిల్లి, శ్రీపర్రు, మానూరు, మహేశ్వరపురం, కలకుర్రు, మాదేపల్లి, చాటపర్రు, జాలిపూడి గ్రామాల కార్యకర్తలు అబ్బయ్యచౌదరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన సర్పంచ్ వర్రి లక్ష్మీదుర్గ

దోమల నిర్మూలన సామాజిక బాధ్యత



పినకడిమిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నినదిస్తున్న వైద్య సిబ్బంది

పెదవేగి : కొన్ని వేల కీటకాలలో దోమ అత్యంత ప్రమాదకరమైనదని, అది మన రక్తాన్ని తాగి, మనకు ప్రాణాంతకమైన వ్యాధులు సోకేలా చేస్తుందని, దోమల నిర్మూలన ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు అన్నారు. శుక్రవారం స్థానిక పెదవేగి మండలం పినకడిమిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. మన గృహ పరిసరాల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, వస్తువుల్లో దోమలు వృద్ధి చెందాతాయన్నారు. వారానికి ఒకసారి ఫ్రైడే- డ్రై డే పాటించాలన్నారు. పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడుతూ అధిక వేడి వల్ల వడదెబ్బకు గురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఓఆర్ఎస్ ద్రావణం తయారీని వివరించారు. అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ ఎం శ్రీనివాసరావు, కిషోర్, ఆరోగ్య కార్యకర్త వెంకటేశ్వరమ్మ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రియదర్శిని, ఆశ కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిలకు సాయం అందజేత

భీమడోలు: అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను మానవతావాదులు ఆదుకోవాలని జిల్లా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్ సింగ్ అన్నారు. భీమడోలు పంచాయతీ శివారు ఆర్జావారిగూడెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో దొలారి ప్రసాద్‌కు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధం కాగా కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబానికి మానవత మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం, నిత్యవసరాలు, నూతన వస్త్రాలను అందించారు. మండల చైర్మన్ గుల్ల నూకరాజు, మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, జాయింట్ కార్యదర్శి అల్లాడ ప్రసాదరావు, మానవత సభ్యుడు చింతపల్లి బాబూ రత్నం పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని కలిసిన రాజీనామా చేసిన మాదేపల్లి గ్రామ వలంటీర్లు



పంచాయతీ కార్యదర్శి రాజీనామా పత్రాలను అందిస్తున్న వసంతవాడ, గోగుంట వలంటీర్లు

దెందులూరు: ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామానికి చెందిన 20 మంది మాదేపల్లి వలంటీర్లు తమ వలంటీర్లక రాజీనామా చేసి పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని కలిసి రాజీనామా విషయాన్ని తెలియజేశారు. అధైర్యపడవద్దని, వచ్చే ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని గతం కంటే మెరుగ్గా సీఎం వైఎస్ జగనన్న ఉజ్వల భవిష్యత్ ఇస్తారని ఎమ్మెల్యే వలంటీర్లతో అన్నారు.

వసంతవాడ గ్రామ వలంటీర్ల రాజీనామా

పెదపాడు: మండలంలోని వసంతవాడ గ్రామ సచివాలయం పరిధిలోని వసంతవాడ, గోగుంట గ్రామాలకు చెందిన 21 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేసారు. ఇటీవల చంద్రబాబు వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు విధులకు దూరం చేయడంతో మనస్తాపానికి గురై రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి పీవీ రమణకు సమర్పించినట్టు వలంటీర్లు తెలిపారు.

అగ్నిప్రమాద రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి



గ్యాస్ సిలిండర్ల నుంచి ఎగసి పడిన మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది



విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

భీమడోలు: అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా అగ్నిప్రమాద రహిత సమాజాన్ని స్థాపించవచ్చునని భీమడోలు అగ్ని మాపకాధికారి జి.నాగరాజు అన్నారు. జాతీయ అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శుక్రవారం భీమడోలు సామాజిక ఆరోగ్య ఆసుపత్రిలో ప్రమాదాలు వాటి నివారణ, గ్యాస్ సిలిండర్ల నుంచి మంటలు ఆర్పే విధానాలపై రోగులకు, ఆసుపత్రికి అవగాహన, ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది డెమో నిర్వహించారు. ఆసుపత్రిలో చోటుచేసుకునే ప్రమాదాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రమాదం సంభవించిన వెంటనే సమీపంలోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని అన్నారు. గృహాల్లో గ్యాస్ సిలిండర్ల నుంచి మంటలు ఎగసి పడిన తరుణంలో కార్బన్‌డయాక్సైడ్ వాయువుతో ఆ మంటలను ఆర్పే విధానాన్ని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

పెదపాడు: వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారులు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మండలంలోని వసంతవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక శకటంతో అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు, గ్రామస్తులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు సామవేదం సీతారామాంజనేయులు, అనిల్ ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు కే శ్రీరామకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం

పెదపాడు: దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పెదపాడు మండలంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని ఆయన కార్యాలయం బాధ్యులు తెలిపారు. ఉదయం 7గంటలకు మండలంలోని కొత్తూరులో ప్రచారం ప్రారంభమవుతుందని చెప్పారు. అనంతరం 10 గంటలకు తాళ్లగూడెం, 11.30 గంటలకు కొత్త ముప్పర్రు మధ్యాహ్నం 3.30 గంటలకు జయపురం 5 గంటలకు పాతముప్పర్రు, 7 గంటలకు జయపురంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. పెదపాడు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి



పోలసానిపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నౌడు వెంకట రమణ, సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవీ ప్రసాద్



క్రొవ్విడిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ ఆదిలక్ష్మి, ఎమ్మెల్యే సోదరుడు కన్నబాబు

భీమడోలు: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడ్డారని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర వైఎస్సార్ సీపీ నేత నౌడు వెంకట రమణ అన్నారు. పోలసానిపల్లిలో శుక్రవారం సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో 10, 11 వార్డుల్లో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీలో గెలిపించి జగనన్నకు తమ సంపూర్ణ మద్దతును తెలిపాలని ఆయన కోరారు. కరపత్రాలను అందించి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా నౌడు వెంకట రమణ మాట్లాడుతూ రాష్ట చరిత్రలో బీసీలకు చట్ట సభల్లో అత్యధిక సీట్లు కేటాయించిన ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. అసెంబ్లీ, ఎంపీ స్థానాల్లో 50శాతం సీట్లను బీసీలకు కేటాయించారన్నారు. అలాంటి జగనన్నకు బీసీలంతా మద్దతు పలికి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తొలుత నౌడు వెంకట రమణను పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పాకిన సత్యనారాయణ, వార్డు సభ్యుడు పాకిరం శ్రీనివాసరావు, అనంతమ్మ, బొద్దాని స్వామి, మాజీ ఎంపీటీసీ కోట శంకర్, నాయకులు కోట బంగారయ్య, పీవీ లక్ష్మీ నారాయణ, మంచెం నాగు, ఎం.బుజ్జమ్మ, విల్సన్, సత్యనారాయణ చౌదరి, మామిడి అప్పారావు, కనుమూరి బాపిరాజు, గోవాడ సుబ్రహ్మణ్యం, పీతల శ్రీను, కోట శ్రీనివాసరావు, భార్గవ్, కె.పెద్దిరాజు, మధు, చెరుకు నాగు, ఈతకోట చంద్రరావు, షేక్ సుభాని, మెరుగు నిర్మల, ఇందుమతి, రాధ, కోట నాగరాజు పాల్గొనారు.

సంక్షేమ సారథి జగనన్నకు మద్దతు తెలుపుదాం

నిడమర్రు: పేద ప్రజల సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు ఓటు ద్వారా మద్దతు తెలుపుదామని ఎమ్మెల్యే సోదరుడు, వైఎస్సార్ సీపీ మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు ఓటర్లను కోరారు. శుక్రవారం క్రొవ్విడిలో ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని కోరుతూ ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, పార్టీ అధ్యక్షుడు ధనుకొండ బుజ్జి, సర్పంచ్ దాసే ఝాన్సీ, పార్టీ పరిశీలకుడు, మాజీ ఎంపీపీ బేతు నాని, పార్టీ శ్రేణులు ఎండీ షకీల్, ఎండీ సలీమ్, బి.సారథి, జి.సామ్యేలు, ఎ.కన్నబాబు, జంపా బాబి, ఎండీ ఆలీ, ధనుకొండ చిన్న, గాది పెద్దబ్బులు, గాది పండు తదితరులున్నారు.